నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# ఆదిలాబాద్

గురువారం 19 అక్టోబర్ 2023 | THURSDAY, OCTOBER 19, 2023 | ADILABAD | పేజీలు PAGES : 12



## కూష్మాండ రూపంలో అమ్మవారు

- నాలుగో రోజు భక్తులకు దర్శనమిచ్చిన సరస్వతీ దేవి
- అల్లం, వడలు నైవేద్యంగా సమర్పించిన వేద పండితులు
- ఐదో రోజు స్కందమాత రూపంలో దర్శనం

బాసర : కూష్మాండ అవతారంలో దర్శమిస్తున్న అమ్మవారు

IV



కడెం : బతుకమ్మ ఆడుతున్న నిర్మల్ కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

## నిర్భయంగా ఓటు వేయాలి

- నిర్మల్ కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్
- కడెం జిల్లా పరిషత్ పాఠశాలలో 'స్వీప్'

..2లో



..8లో

## మహారాష్ట్ర నుంచి వచ్చి ఉంటున్నం..



నా పేరు రుద్ర బాగిర్తబాయి. మాది ఆదిలాబాద్ జిల్లా భీంపూర్ మండలంలోని కరంజి వద్ద గల ఇందిరానగర్. మా అత్తగారు మహారాష్ట్ర. నా భర్త, నేను కలిసి నా కూతురితో ఇక్కడే ఉంటున్నం. కూలి పని చేసుకుంటూ జీవిస్తున్నం. మాకు రేషన్ కార్డు కూడా ఉంది. మొన్న నా కూతురు పెండ్లి జేస్తే కల్యాణలక్ష్మి కింద రూ.1,00,116లు వచ్చాయి. గిప్పుడు నాసోంటి పేద మహిళలకు రూ.3 వేలు ఇస్తమని కేసీఆర్ సార్ చెప్పిండు. సీఎం సార్ మా సోంటి గరీబోళ్లకు అంతా మంచి చేస్తున్నడు. కేసీఆర్ సారే మళ్లీ సీఎం కావాలి.

# మహిళలకు వరం.. సౌభాగ్యలక్ష్మి

### బీపీఎల్ కుటుంబాల మగువలకు గౌరవ భృతి రూ.3000

- బీఆర్ఎస్ మ్యానిఫెస్టోలో చేర్చడంపై అతివల ఆనందహేల
- సీఎం కేసీఆర్ సార్ మాట ఇస్తే నెరవేరుస్తాడని వ్యాఖ్య

**భారత రాష్ట్ర సమితి(బీఆర్ఎస్)** మహిళల పక్షపాతిగా మారింది. ఉద్యోగ, ఉపాధి రంగాల్లో దూసుకుపోతున్న అతివల సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్నది. ఇప్పటికే స్థానిక సంస్థల ఎన్నికల్లో 50 శాతం రిజర్వేషన్ కల్పించి రాజకీయాల్లో రాణించేలా చేసింది. ఒంటరి మహిళలు, వింతంతువులు, బీడీ కార్మికులకు ఆసరా అవుతూ ఆర్థిక సాయం అందిస్తున్నది. వడ్డీ లేని రుణాలు అందిస్తూ వ్యాపారంలో రాణించేలా చేస్తున్నది. కేసీఆర్ కిట్, న్యూట్రిషన్ కిట్, అమ్మఒడి, ఆరోగ్యలక్ష్మి, గృహలక్ష్మి, సఖీ కేంద్రాలు, కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ లాంటి పథకాలు అమలు చేస్తూ ప్రయోజనం చేకూరుస్తున్నది. తాజాగా.. నిరుపేద మహిళలకు రూ.3000 గౌరవ భృతి ఇస్తామని కేసీఆర్ ఎన్నికల సందర్భంగా బీఆర్ఎస్ మ్యానిఫెస్టోలో పేర్కొన్నారు. ఇప్పటికే అనేక పథకాలు అమలు చేస్తున్న గులాబీ పార్టీ మరో పథకం ప్రకటించడంపై హర్షాతిరేకాలు వ్యక్తం అవుతున్నాయి.

- ఆదిలాబాద్, అక్టోబర్ 18(నమస్తే తెలంగాణ)



ఎల్లపెల్లి ప్రచార సభలో మాట్లాడుతున్న మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి

# బీఆర్ఎస్ జోష్

.. మధ్యపేజీలో

- ప్రచారంలో దూసుకుపోతున్న గులాబీ అభ్యర్థులు
- బీఆర్ఎస్‌లో చేరుతున్న కాంగ్రెస్, బీజేపీ నాయకులు
- గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యేలు
- ఎల్లపెల్లి నుంచి ప్రచారానికి శ్రీకారం చుట్టిన మంత్రి అల్లోల
- ఓట్లన్నీ ఐకేఆర్, బీఆర్ఎస్‌కే అని గ్రామస్తుల తీర్మానం

**భారత రాష్ట్ర సమితి(బీఆర్ఎస్)** ఎమ్మెల్యే అభ్యర్థులు ప్రచారంలో దూసుకుపోతున్నారు. ఒకవైపు కాంగ్రెస్, బీజేపీ నాయకులు బీఆర్ఎస్‌లో చేరుతుండగా.. నాయకులు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్నారు. ప్రచారంతో గులాబీ అభ్యర్థులు జోష్ నింపుతుండగా.. మహిళలు బతుకమ్మలు, హారతులతో స్వాగతం పలుకుతున్నారు. నిర్మల్ మండలంలోని తన సొంత గ్రామమైన ఎల్లపెల్లిలో నిర్మల్ బీఆర్ఎస్ అభ్యర్థి ఇంద్రకరణ్‌రెడ్డి ప్రచారానికి శ్రీకారం చుట్టగా.. గ్రామస్తులు ఐకేరెడ్డి, బీఆర్ఎస్‌కే ఓట్లు వేస్తామని తీర్మానం చేశారు. ఆదిలాబాద్ జిల్లా జైనథ్ మండలంలోని సాత్నాలలో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనానికి ఆదిలాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి జోగు రామన్న హాజరయ్యాడు. వేలాది మంది పార్టీ శ్రేణులు, గిరిజనులు తరలిరాగా, ఈ ప్రాంతమంతా గులాబీ మయంగా మారింది. ఉట్నూర్‌లో ఖానాపూర్ బీఆర్ఎస్ అభ్యర్థి జాన్సన్ నాయక్, ఇచ్చోడలో బోథ్ బీఆర్ఎస్ అభ్యర్థి అనిల్ జాదవ్ కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. తానూర్ మండల కేంద్రంలో పోచమ్మ, మహాలక్ష్మి, సాయిబాబా, మల్లన్న ఆలయంలో ముథోల్ బీఆర్ఎస్ అభ్యర్థి విఠల్‌రెడ్డి ప్రత్యేక పూజలు చేసి, పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు.



జైనథ్ : సాత్నాలలో డప్పు చప్పుళ్లతో ర్యాలీగా వస్తున్న ఆదిలాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి జోగు రామన్న



తానూర్ : కండువా కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి



ఉట్నూర్ : బీఆర్ఎస్ పార్టీలో చేరిన మహిళలతో జాన్సన్ నాయక్